# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 21 ఆగస్టు 2023 | 8 పేజీలు




## శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల మొదటి ప్రాధాన్యత



3లో...

-శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎవరైనా ఉపేక్షించేది లేదు

-బిజేపి నాయకులు చేసిన ఆరోపణల్లో నిజం లేదు..

ఆదిలాబాద్ డిఎస్‌పి వి.ఉమేందర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిర్మల్ బిజేపి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరహార దీక్ష నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో బిజేపి పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా బిజేపి రాష్ట్ర మహిళా సంఘం సభ్యురాలు మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి తన కార్యకర్తలతో కలిసి పట్టణంలోని బస్టాండ్ ఎదుట ప్రజాస్వామ్యబద్ధంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం ఏఐటీయూసి తోనే సాధ్యం

ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

- పైరవీలకే పరిమితమైన టిబిజికెఎస్
- సింగరేణిలో మితిమిరిన రాజకీయ జోక్యం



నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం ఏఔటీయూసీతోనే సాధ్యమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసి రెడ్డి సీతా రామయ్య అన్నారు.

2లో...

# రణ రంగాన్ని తలపిస్తున్న నిర్మల్



వివరాలు 2 లో..

# భగ్గుమన్న ఉమ్మడి...... ఆదిలాబాద్

- ఐదవ రోజుకు చేరిన మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిర్మల్ మున్సిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్(జిఓ220)ను రద్దు చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో బిజేపీ కార్యకర్తలు శనివారం ఆందోళనకు దిగారు. నిరసన తెలియజేస్తున్న కార్యకర్తలపై లాఠీ చార్జీ చేశారు. చాలా మంది కార్యకర్తలు గాయపడ్డారు. దీనికి నిరసనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం బిజేపి కార్యకర్తలు, రైతులు ఆందోళనను ఉధృతం చేశారు. రాస్తారోకోలు ధర్నాలు చేపట్టారు. అధిక సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు, రైతులు అభిమానులు నిర్మల్‌కు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఎస్పీ ఆఫీస్, కలెక్టరేట్ మంత్రి ఐకే రెడ్డి ఇంటి ముట్టడి చేయడానికి ప్రయత్నించగా పోలీసులు లాఠీ చార్జీ చేసి కార్యకర్తలను, రైతులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. బైంసా నుండి అదనపు బలగాలని తెప్పించి ఎస్పీ, కలెక్టరేట్ మంత్రి ఇంటికి భద్రతను కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు.


వివరాలు 5 లో..

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం... రైతులకు ఆయిపామ్ మొక్కలు అందించేందుకు సిద్ధం

2లో...

# రైతులకు బాగు.. ఆయిల్ పామ్ సాగు

తక్కువ నీటి వినియోగం



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దేశంలో వంట నూనెల వినియోగం ఎక్కువ. ఇందుకు విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాదించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్‌సాగును ప్రోత్సహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1600 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు కొనసాగుతోంది. మరికొన్ని రోజులు 1500 ఎకరాలలో కూడా రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. రైతులు కూడా ఆయిల్ పామ్‌పై అవగాహన చేసుకొని పంట వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులకు రాయితీపై మొక్కలు అందించేందుకు వీలుగా తలమడుగు మండలంలోని బరంపూర్ సమీపంలోని నర్సరీని ఏర్పాటు....

# మంత్రి ఇంటి ముట్టడి అల్లోల

- పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు
- బీజేపీ నాయకులపై పోలీసుల లాఠీచార్జి
- ఆమరణ దీక్షతో క్షీణిస్తున్న మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్యం
- ఆగ్రహంతో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ గత వారం రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా మారడం, మరో పక్క మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దీనిపై స్పందించకపోవడంతో ఆదివారం రోజు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర.....

# రైతులకు బాగు, ఆయిల్ పామ్ సాగు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

**మొదటి పేజి తరువాయి :** ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాదించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్‌సాగును ప్రోత్సహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1600 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు కొనసాగుతోంది. మరికొన్ని రోజులు 1500 ఎకరాలలో కూడా రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. రైతులు కూడా ఆయిల్ పామ్‌పై అవగాహన చేసుకొని పంట వైపు మొగ్గ చూపుతున్నారు. రైతులకు రాయితీపై మొక్కలు అందించేందుకు వీలుగా తలమడుగు మండలంలోని బరంపూర్ సమీపంలోని నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ ఫామ్ పంట వేసుకొని మూడు సంవత్సరాలు వేరే ఇతర పంటలను కూడా వేసుకొని రైతులు లబ్దిపొందే అవకాశా లున్నాయి. ఆయిల్ పామ్ ఒక్కసారి పంట చేతకొచ్చాక అధిక లాభంలో రైతులు పడతారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీనిని సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. ప్రభుత్వం రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు మొక్కల కోసం బిందు సేద్యం పరికరాలు రాయి



తీపై అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 18 మండలాలలో సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే వేలాది సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంట కావడంతో రైతులు కూడా ఈ పంట వైపు మొగ్గ చూపుతున్నారు. రైతులకు మొక్కలు రాయితీపై అందించడంతో పాటు బిందు సేద్యం పరికరాలను కూడా రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణ యించింది. ఒక్కో మొక్క ధర రూపాయలు 117 కాగా రైతులకు రూ.84 రాయితీ పోను రైతు వాటాగా రూ. 33 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటు న్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను గతంలో విదేశాల నుంచి తెప్పించేవాళ్లు ఈఏడాది రాష్ట్రం మొత్తంలో సాగు విస్తరణ భారీగా పెంచాలని నిర్ణయించేకోవడంతో స్థానికంగా మొక్కలు తయారు చేశారు. తలమడుగు మండలంలో బరంపూర్ గ్రామం వద్ద నర్సరీని ఏర్పాటు చేసి రైతులకు మొక్కలను అందుబాటులో ఉంచుతున్నారు.

**తక్కువ నీటి వినియోగంతో...**

ఆయిల్ పామ్ తోటలకు నీరు బాగానే అవసరం. వేసవిలోనూ నీరందించే బోరు బావుల కింద సాగు చేయడం మేలు. అయితే ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో 3-4 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు. ఎకరానికి 50 నుంచి 57 మొక్కలు సమాంతరం త్రిభుజాకార పద్దతిలో నాటుకోవాలి.

**ఆయిల్ పామ్ తోటలతో ప్రయోజనాలు...**

ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగో ఏడాది నుంచి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చు. ఈ మొక్కల పెరిగే వరకు మొదటి మూడేళ్లు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఈతోటకు తెగుళ్ళు, చీడపీడల బెడద తక్కువ. ప్రకృతి వైఫరీత్యాలను సైతం ఈ మొక్కలు సమర్థంగా తట్టుకుంటాయి. అలాగే అడవి పందులు, దొంగల బెడద ఉండదు.

# భగ్గుమన్న ఉమ్మడి ఆదిలాబాద్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

**మొదటి పేజి తరువాయి :** ఆయన ఆరోగ్యం క్షీణించడంతో బిజేపీ కార్యకర్తలు శనివారం ఆందోళనకు దిగారు. నిరసన తెలియ జేస్తున్న కార్యకర్తలపై లాఠీ చార్జీ చేశారు. చాలా మంది కార్యకర్తలు గాయపడ్డారు. దీనికి నిర సనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం బిజేపి కార్యకర్తలు, రైతులు ఆందోళనను ఉదృతం చేశారు. రాస్తారోకోలు ధర్నాలు చేపట్టారు. అధిక సంఖ్యలో బిజేపి నాయకులు, కార్య కర్తలు, రైతులు అభిమానులు నిర్మల్‌కు చేరు కోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్పీ ఆఫీస్, కలెక్టరేట్ మంత్రి ఐకే రెడ్డి ఇంటి ముట్టడి చేయడానికి ప్రయత్నించగా పోలీసులు లాఠీ చార్జీ చేసి కార్యకర్తలను, రైతులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. బైంసా నుండి అదనపు బలగాలని తెప్పించి ఎస్పీ, కలెక్టరేట్ మంత్రి ఇంటికి భద్రతను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బిజేపి నాయకులను కార్యకర్తలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**-నా ప్రాణాలు పోయినా సరే బిజెపి కార్యకర్త మీద లాఠీ పడవన్వినుు**

-ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్

శనివారం నిర్మల్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ఆదిలాబాద్ జిల్లా బిజేపి అధ్యక్షులు పాయల్ శంకర్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అడుగడుగునా బిజేపీ కార్యక్రమాలను అడ్డుకుంటున్న జోగు రామన్న పోలీసులను తన సొంత గుండాలుగా మలుచుకొని నా పై జిల్లాలోని బిజేపి కార్యకర్తలపై నాయ కులపై దాడి చేయి ంచడం జరిగిందని ఆరోపించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన సొంత ఆస్తులను పెంచు కోవడం కొరకు నిర్మల్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్ తెర పైకి తీసుకోచ్చాడని, రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరిగినా అక్రమం జరిగినా దానిని అడ్డుకోవడంలో భారతీయ



జనతా పార్టీ ముందు వరసలో ఉంటుంది. ఈ కారణంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ఎక్కడ తనను ముంచుతాయో అని బిజేపి కార్యకర్తల చేతులు కాళ్లు విరిగే విధంగా గుండాలలాగా దాడి చేయడం జరిగింది. ఆ అమానుష దాడిని ఖండిస్తూ ఈ రోజు ఆదిలాబాద్ పట్టణంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టిన క్రమంలో పోలీసులు జోగు రామన్న తొత్తులుగా మాపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము ఎలక్షన్లకు మూడు నెలల సమయం ఉండగానే పోలీసుల వ్యవహార శైలి ఇంతలా ఉంటే ఎలక్షన్ల సమయంలో ఆదిలాబాద్ ప్రజలకు రక్షణ ఎవ్వరు ఇవ్వాలి, రక్షణ ఇవ్వాల్సి న పోలీసులే ఈ రోజు మాపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

**-డికే ఆరుణను, ధర్మపురి అరవింద్‌ను, కడ్తాల్లోనే అడ్డగించిన పోలీసులు....**

మహేశ్వర్ రెడ్డి దీక్షకు మద్దతు తెలిపేందుకు వస్తున్న బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను, ఎంపీ ధర్మపురి అరవింద్‌ను పోలీసులు కడ్తాల్‌లోనే అడ్డగించారు. డీకే అరుణ వారితో వాగ్వివాదానికి దిగింది. అక్కడ నుండి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

**-క్షీణించిన మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి....**

ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ దీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్య పరిస్థితి అంతకంతకు క్షీణిస్తుంది. ఏ క్షణాన్నైనా పోలీసులు ఆయన దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించే పరిస్థితి కనిపిస్తుంది. కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధికార పార్టీ అహంకారంతో వ్యవహరిస్తూ రైతుల భూములను ఇండస్ట్రీలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సరైన సమయంలో గుణపాఠం చెప్తామని వారు అంటున్నారు.

## పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్య

**జైనూర్ ,ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పాట్నాపూర్ గ్రామానికి చెందిన వివాహిత మనస్థాపానికి గురిచెంది ఆదివారం పురుగుల మందు సేవించి ఆతన్మత్య చేసుందని జైనూర్ ఎస్ఐ సందీప్‌కుమార్ తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు వివరాల ప్రకారం పట్నాపూర్ గ్రామానికి చెందిన కవిత(19) ఆమె భర్తకు ఆమె మధ్య గొడవలు మనస్పర్థలు రావడంతో మనస్థాపానికి గురిచెంది మృతిచెందినట్లు మృతురాలు తల్లిదండ్రులు గాయక్వాడ్ రేణుక విశ్వనాథులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. కవితకు ఉట్నూర్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేసిన ఫలితం దక్కలేదని ఎస్ఐ తెలిపారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం ఏఐటీయూసితోనే సాధ్యం

**నస్పూర్, ప్రభాతవార్త**




**మొదటి పేజి తరువాయి :** సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం ఏఔటీయూసీతోనే సాధ్యమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం నస్పూరన పట్టణంలోని నర్సయ్య భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసి శ్రీరాంపూర్ బ్రాంచ్ 12వ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ఇతర ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా హక్కు ఏఐటీయూసీ సాధించిందని అన్నారు. తెలంగాణ బొగ్గ గని కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికైన తర్వాత కార్మిక సంఘాల విలువలు మంట కలిశాయని తెలిపారు. సింగరేణిలో రాజకీయ మితిమీరి పోయిందని, మెడికల్ బోర్డు పూర్తిగా అవినీతి మయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. టిబిజికెఎస్ కేవలం పైరవీలకు పరిమితమైందని ఆరోపించారు. రెండు పర్యాయాలు గెలిచిన టిబిజికెఎస్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా మార్చడం సరి కాదని, సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలన్నారు. గతంలో కాంట్రాక్టర్ ఓసిపిలో ఓబీ మాత్రమే తీసే వారని, నేడు బొగ్గ కాంట్రాక్టర్ చేత తీపిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి పరిస్థితి ఇబబనందికరంగా ఉంటుందని అన్ని కార్మిక సంఘాలను కలుపుకొనొ సింగరేణి సంస్థకే బొగ్గ బ్లాక్‌లు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. తగంలో సింగరేణి సంస్థ యూనియన్ల మధ్య చర్చలు జరిగి కార్మికుల హక్కులు, సమస్యలు పరిష్కరించేవారని, కానీ టిబిజికెఎస్ గెలిచిన తర్వాత యూనియన్లతో చర్చలు జరపడం మానేసి, అంతా రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లు చేస్తున్నారని తెలుస్తాయని, అలా కాకుండా ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రితో చర్చలు జరపడం ఉంటని ప్రశ్నించారు. గతంలో సింగరేణి సంస్థ ఆర్థికంగా బలంగా ఉండేదని ప్రసుత్తం కార్మికుల జీతాల కోసం బ్యాంకుల్లో అప్పులు తీసుకునే పరిస్థితి ఉందన్నారు. ఎన్టీపిపిలో కరెంంటు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కరెంటు వాడుకొనొ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, జెన్‌కో కు సరఫరా చేస్తున్న బొగ్గుకు కూడా డబ్బును చెల్లించడం లేదన్నారు. గతంలో 44 భూగర్భ గనులు ఉంటే ప్రస్తుతం 22కు వచ్చాయని ఓసిపిల సంఖ్య ప్రస్తుతం 19 చేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరలన సెక్రటరీలు కొరిమి రాజ్‌కుమార్, వైవి రావు,, వీరభద్రయ్య, బాజీ సైదా, కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య, సిపిఐ నాయకులు కలవేన శంకర్, రామదుగు లక్ష్మణ్, రేగుంట చంద్రశేఖర్, బ్రాంచ్ కార్యదర్శులు మోత్కూరి కొమురయ్య, కొట్టె కిషన్ రావు, జోగుల మల్లయ్య, ఏ.వేనుమాధవ్, సారయ్య, అప్రోజ్‌ఖాన్, ఆఫీస్ బేరర్లు, ఫిట్ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22న మార్లవాయిలో జానపద దినోత్సవ సభ

**జైనూర్,ప్రభాతవార్త :**



మండలంలోని మార్లవాయి గ్రామ పంచాయతీలో ఈనెల 22న జానపద దినోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సభ ఏర్పాట్లపై ఆదివారం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచ జానపద దినత్సవ సభను మనమందరం సంస్కృతి సాంప్రదాయాలతో ఏర్పాటు చేయుటకు సర్వం సిద్ధం కావాలని అన్నారు. సభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ సావిత్రి ధర్మేందర్, గ్రామ పటేల్ హనుమంతరావు, గ్రామదేవారి, కనక గణపత్ రావు, మాజీ సర్పంచ్ కనకకొద్దు, హైమాండ్స్ యూత్ సభ్యులు సుదర్శన్, అంకుస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల మొదటి ప్రాధాన్యత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

**మొదటి పేజీ తరువాయి :** నిర్మల్ బిజేపి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరహార దీక్ష నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో బిజెపి పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా బిజెపి రాష్ట్ర మహిళా సంఘం సభ్యురాలు మాజీ జెడ్పీ చైర్పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి తన కార్యకర్తలతో కలిసి పట్టణంలోని బస్టాండ్ ఎదుట ప్రజాస్వామ్యబద్ధంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బందోబస్తులో ఉన్న పోలీసులకు పరస్పర సహకారం అందించి శాంతియుతంగా నిరసన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తరుపున లేదా పోలీసుల తరుపున ఎలాంటి వాగ్వివాదాలు చోటు చేసుకోలేదు, కారణం ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును కాపాడుతూ పోలీసులు సైతం గౌరవించి సాఫీగా కార్యక్రమమును జరిగే విధంగా సహకరించారు. కానీ దురుద్దేశ్యంతో ముందసునత ప్రణాళికతో జిల్లా బిజెపి అధ్యక్షుడు పాయల్ వంకర్ అతని తనయుడు పాయలన శంకర్ భారీ ఎత్తున కార్యకర్తలతో మరోసారి స్థానిక నేతాజీ చౌక్ వద్ద నిరసన తెలుపుతూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడానికి సిద్ధపడగా బందోబస్తులో ఉన్న పట్టణ సీఐ సత్యనారాయణ సీఎం దిష్టిబొమ్మను దహనం చేయవద్దని వారించిగా లెక్కచేయకుండా పోలీసులను నెట్టివేస్తూ దౌర్జన్యం చేశారు. పోలీస్ విధులను ఆటంకపరుస్తూ వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీసుల పైనే దుష్ప్రచారం చేశారు. పాయల్ శంకర్ చొక్కా పట్టుకొని లాగినట్లు అసత్య ప్రచారం చేశారు. అనంతరం పాయల్ శంకర్ తనయుడు పాయల్ శరత్ 30 నుండి 40 మంది అనుచరులతో కలిసి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గేటును తోసివేసిలోనికి చొరబడి ధ్వంసం చేసి పోలీసులను నెట్టివేస్తూ న్యూసెన్స్ చేయడం సబబు కాదని డిఎస్పి అన్నారు. ఈ సంఘటనపై డిఎస్పి సీసీ కెమెరాలను పరిశీలించగా పట్ట సీఐ సత్యనారాయణ పాయల్ శంకర్ చొక్కా పట్టినట్లు ఎక్కడ కనిపించలేదు. ఇటీవల బిజెపి అధ్యక్షుడు పాయల్ శంకర్, అతని తనయుడు పాయల్ శరత్ మరికొంత వ్యక్తులతో



కలెక్టరేట్‌లో బలవంతంగా చొరబడి మున్సిపల్ కమిషనర్ పై దాడి చేయడం జరిగింది. ఈ రోజు సైతం పోలీసు అధికారులపై అసత్య ప్రచారాలతో బెదిరించడం జరిగిందని ఇలాంటి చేష్టలు మానుకోవాలన్నారు. అందరికి సమానంగా న్యాయం చేస్తూ పట్టణంలో శాంతిభద్రతలకు రక్షణ కల్పిస్తున్న పోలీసులపై పాయల్ శంకర్ అసత్య ఆరోపణలతో తీవ్రంగా ఖండిస్తున్నామని డిఎస్పి వి.ఉమేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్‌లోని రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల దేశాభివృద్ధికి దోహదం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ రాజురా సత్యం, మండల జనరల్ సెక్రటరీ షబ్బీర్‌పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు కదార్ల గంగ నర్సయ్య, జహీర్ అహ్మద్, సలీంఖాన్, రవి, షౌకత్ పాషా, మైస శ్రీనివాస్, ఫైముద్, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణదీక్షకు సంఘీభావం తెలిపిన మహారాష్ట్ర ఎమ్మెల్యే తుషార్ గోవింద్‌రావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ మాస్టర్ ప్లాన్‌రద్దుకై బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష 5వ రోజుకు చేరుకుంది. నేడు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముక్కెడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే తుషార్ గోవింద్‌రావు రాథోడ్ మహేశ్వర్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి క్షీణించడం పట్ల గోవింద్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు లాఠీచార్జిను తీవ్రంగా ఖండించారు. గాయాలైన పలువురు నాయకులను, కార్యకర్తలను ఆయన పరామర్శించారు. ఇన్నైనా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దిగిరావాలని తక్షణమే జీవో 220 మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, నాయుడి మురళీ, వొడిసెల అర్జున్, జానుబాయి, అల్లం భాస్కర్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే మంచి భవిష్యత్తు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



చిన్నప్పటి నుంచే ఒక లక్ష్యంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ సామాజిక వేత్త డా.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కన్కాపూర్ గ్రామానికి చెందిన గోపు మహేష్ ఇటీవల ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను డా.కిరణ్ సన్మానించి అభినందించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి రెండోసారి ప్రభుత్వ కొలువు సాధించడం అభినందనీయమన్నారు. నేటి యువతకు మహేష్ స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. పట్టుదలతో యువత సంకల్పిస్తే ఎంతటి ఉద్యోగమైన సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడర్లు దొంతుల దేవిదాస్, గణపతి, ఓంకార్, రాజు, దేవేందర్, మహేష్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బోధకాల నివారణ మాత్రలు పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బోధ కాల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు ఇంటింటికి తిరుగుతూ బోధకాల నివారణ మాత్రలు వేశారు. ప్రతీ ఒక్కరూ బోధకాల నివారణ మాత్రలు వేసుకోవాలని సూచించారు. మాత్రలు వేసిన ఇంటి సభ్యుల వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ హయాంలోనే దేశం అభివృద్ధి సాధించిందన్నారు. బడుగు, బలహీనవర్గాల కోసం ఆయన ప్రవేశపెట్టిన పలు పథకాలు నేటికి ప్రజల మన్ననలు పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## పద్మశాలి మండల అధ్యక్షుడిగా సంజీవ్

కుభీర్, ప్రభాతవార్త : తదల



మండల కేంద్రమైన కుభీర్‌లోని పద్మశాలి సంఘంలో ఆదివారం పద్మశాలీలంతా సమావేశమై కుభీర్ మండలం పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సంఘం అధ్యక్షుడిగా గడ్డం సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నాగభూషణ్, గంగా భూషణ్, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ్, రమేష్, కోశాధికారిగా సంతోష్, గౌరవ అధ్యక్షులుగా లింబాద్రిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గాన్ని కుభీర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పద్మశాలీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మండల సంఘం అధ్యక్షులు సంజీవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక గజేందర్, శావ పండరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్, ప్రభాతవార్త :



పట్టణంలోని గాంధీనగర్ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయ రెండవ వార్షికోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్కునూరి ఈశ్వరచారి ఆధ్వర్యంలో భక్తులచే నవగ్రహ పూజ, గణపతి పూజ, లక్ష్మీగణపతి, రుద్రహోమం, పూర్ణాహుతి చేయించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గాంధీనగర్, శాంతినగర్, తిమ్మాపూర్ పలు కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో బీసీ రాజన్న, సిరిపురం నాగరాజు, అశోక్‌రావు, ఇస్తారు రాములు, బక్కశెట్టి లక్ష్మన్, కడుకుంట్ల నర్సింలు, కోమటి భీమన్న, బాపన్న, నర్సయ్య, రాజేశ్వర్, గంగాధర్, మేసు రాజేశ్వర్, త్రివేణి శివ, నాగరాజు, రవీందర్, పలు కాలనీల పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి

కడెం, ప్రభాతవార్త :



కడెం ప్రాజెక్టు వద్ద ఆదివారం రోజున పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతో జిల్లాలోని వివిధ పట్టణాల నుంచి పర్యాటకులు తరలివచ్చి కడెం అందాలను తిలకించారు. ప్రాజెక్టు వద్ద గోడలకు నూతన రంగులు వేయడంతో వచ్చివెళ్లిన వారు ఎంతో చూడముచ్చటగా ఉందన్నారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. పర్యాటకుల కోసం పక్కనే ఏర్పాటుచేసిన హరిత రిసార్ట్‌లో పర్యాటకులు సేద తీరారు.

# పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

జన్నారం, ప్రభాతవార్త

పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాలని, కలిసికట్టుగా సమాజం కోసం ఉద్యమించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గాదాసు బాపు, రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సంయుక్తంగా సెప్టెంబర్ 3వ తేదీన సరూర్ నగర్ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పద్మశాలి రాజకీయ శంఖారావం పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే వారి సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. రాష్ట్రంలో 50లక్షల పైచిలుకు పద్మశాలీలు ఉన్నారని కానీ వారంతా అన్ని రకాలుగా అణచివేతలకు గురవుతున్నారని అన్నారు. పద్మశాలీల ఆత్మగౌరవం కాపాడుకోవడానికి అందరు ,ఐతన్యవంతులై కదం తొక్కాల్సిన అవసరం ఉందన్నారు. మన ఓటు మన సీటు, మన వాటా ప్రకారం పద్మశాలీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని వివిధ పార్టీలకు అల్టీమేటం జారీ చేయనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల హక్కుల సాధన ఉద్యమించిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పద్మశాలీలకు, చేనేత కార్మికులకు ప్రభుత్వం తరుపున రావాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అందివ్వాలని డిమాండన చేశారు. చేనేత రంగానికి ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలనే డిమాండ్‌న పొందుపరచనున్నట్లు తెలిపారు. పద్మశాలీలు కుటుం బానికి ఒక్కరి చొప్పున సభకు హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గౌరవాధ్యక్షులు గడ్డం సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిలువేరు సదానందం, జన్నారం మండ లాధ్యక్షులు చెట్టిపెల్లి గంగయ్య, మంచాల సారంగపాణీ, దశరథం, అయ్యోరి వీరయ్య, వాసాల రాజేశం, దోమల భాస్కర్, గాజర్ల రాజన్న, చెట్టిపెట్టి కృష్ణ, లచ్చన్న, రవి, మోర మల్లేష్, రాజేశం, వాసాల శ్రీనివాస్, పొన్నం సిద్ధు, జిల్లా కార్యదర్శి నల్ల రవి, నస్పూర్ ఉపాధ్యక్షులు దేవసాని నాగరాజు, జైపూర్ మండలాధ్యక్షులు వేముల మల్లేష్, బిల్లా భూమన్న తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడానికి బూతు స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని మహారాష్ట్ర ఔసా ఎమ్మెల్యే అభిమన్యు దత్తాత్రేయ పవార్ తెలిపారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రతి ఇంటికి తెలిసేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్, జిల్లా ఉపాధ్యాక్షులు జివి ఆనంద్ కృష్ణ, అసెంబ్లి కన్వీనర్ తోట మల్లికార్జున్, పానుగంటి మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి సదానందం, రమేష్, మిట్టపల్లి మొగిలి, మండల కమిటీ మోర్చా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ పట్టణంలో ఘ నంగా నిర్వ హించారు. రాజీవన గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ళ వేను, కౌన్సిలర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బొద్దున సంధ్యారాణి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్, పట్టణ బీసీ అధ్యక్షుడు వోడ్నాల రాజన్న, నాయకులు జల్లు మల్లేష్, దోనపెల్లి లింగయ్య, మారు మల్లయ్య, జావిద్ వెంకటేష్, అనిల్, సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు, నాయకులు, కార్యక్తరలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కమిటీ అధ్యక్షులుగా రాగిడి రాజు

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాకాలనీ ఆటో యూని యన్ కమిటీ అధ్య క్షులుగా రాగిడి రాజు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో కృష్ణా కాలనీ ఆటో యూనియన్ నూతన కమిటీని జిల్లా ఉపాధ్యక్షులు భద్రం తిరుపతి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. అధ్యక్షులుగా రాగిడి రాజు, గౌరవ అధ్యక్షులుగా పనస సత్తయ్య, వర్కింగన ప్రెసిడెంట్‌గా భోగే సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా, మామిడి సదానందం, రాజయ్య, పసుల రాకేష్, కోశాధికారిగా బొబ్బల కుమార్, గొలుసుల రమేష్, ప్రధాన కార్యదర్శి ఎండి రహీం, గుడికందుల తిరుపతి,ప్రచార కార్యదర్శి శనిగారపు దేవరాజ్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రంమలో తాళ్లపల్లి వినోద్, కొల్లూరి రాజయ్య, ఇస్మాయిల్, రాజ్‌కుమార్, ఎండి రజాక్, పుల్ల సంపత్, భోగే సమ్మయ్య, చిందం తిరుపతి, తంగేళ్ల రాజమౌళి, గుడికందుల రాంబాబు, లింగయ్య, బెడుక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

- బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి తుషార్ రాథోడ్

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండ లంలోని హరిత రిసార్ట్‌లో బీజేపీ నాయకుల నియో జకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి మహారాష్ట్ర ముకేడు ఎమ్మెల్యే ఖానా పూర్ నియోజకవర్గం ఇంచార్జి తుషార్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నాయకులు రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యకర్తల్లో వర్గాలకు తావులేకుండా అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రాథోడ్ రమేష్, పెంబి జడ్పిటిసి భుక్యా జానుబాయి, బీజేపీ సీనియర్ నాయకులు హరి నాయక్, బీజేపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

మంచిర్యాల వార్త

## మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆమరణ దీక్షకు సంఘీభావం తెలిపిన మోహన్‌రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వ ర్‌రెడ్డి నిర్మల్ మున్సిపాలిటీ కొత్త మాస్టర్‌ప్లాన్ రద్దుకై చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన స్వలాభం కోసమే 220 జీవో ద్వారా కోటాను కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించడానికి ఈ సరికొత్త మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు పటేల్ వెంట సుభాష్ పటేల్, ముత్యంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్, రాథోడ్ సాయినాథ్, తదితరులు ఉన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా భాస్కర్ల రాజేశం ఎన్నిక

నస్పూర్, ప్రభాతవార్త



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశంను ఎంపిక చేసినట్లు జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఏబీఏపీ అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజుల భాస్కర్ల రాజేశంకు లేఖ అందించారు. ఏబీఏపీ జాతీయ కేంద్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాల పై కోర్ కమిటీలో చర్చించి మెజారిటి సభ్యుల ఆమోదం మేరకు జాతీయ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ల రాజేశం మాట్లాడుతూ అయ్యప్ప సేవకునిగా తనను గుర్తించి ఏబీఏపీ జాతీయ కోర్ కమిటీ(సమితి)కి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రతిపాదించిన ఏపీ, తెలంగాణ కోఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప ధర్మ ప్రచారానికి తన వంతు కృషి చేస్తానని, జిల్లాలో ఏబీఏపీ అభివృద్ధికి సేవ చేస్తానని, జిల్లాలో ఏబీఏపీ అభివృద్ధికి సేవ చేస్తానని తెలిపారు.

## మంత్రి తలసాని యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు కుభీర్ మండల బంద్‌కు పిలుపు

కుభీర్, ప్రభాతవార్త



భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్ బాబుపై చేయి చేసుకున్న మంత్రి తలసాని యాదవ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కుభీర్ మండల బంద్‌కు గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం గిరిజన నాయకులు మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ముధోల్ తాలూకాలో కీలకపాత్ర పోషించిన గిరిజన నాయకుడు ప్రస్తుత భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్ బాబును మంత్రి తలసాని యాదవ్ చెంపదెబ్బ వేయడంపై గిరిజన నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. మంత్రి తలసాని యాదవ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుభీర్ మండల బంద్ ప్రతీ ఒక్కరూ సహకరించాలని డిమాండ్ చేశారు. గులాబ్‌నాయక్ రాథోడ్ శంకర్, వసంత నాయక్ పాల్గొన్నారు.

# మంత్రి అల్లోల ఇంటి ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ నాయకులు

**మొదటిపేజీ తరువాయి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ గత వారం రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడం, మరో పక్క మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దీనిపై స్పందించకపోవడంతో ఆదివారం రోజు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనై మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహేశ్వర్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అక్కడి నుంచి వారు ర్యాలీగా బయలుదేరి మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేయగా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారు. దీంతో బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ మహిళా నాయకురాల్లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**తారాస్థాయికి చేరుకున్న మాస్టర్‌ప్లాన్ మంటలు...**

మహేశ్వర్‌రెడ్డి గత ఐదు రోజుల నుంచి ఆమరణ నిరాహరదీక్ష చేస్తుండడంతో అయన





ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు విషమించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించడానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్మల్ చేరుకుంటున్నారు. అందులో భాగంగానే మొదటి రోజు ఈటెల రాజేంధర్, రెండవ రోజు రఘునందన్‌రావులు ఏలేటిని పరామర్శించారు. ఆదివారం రోజు జాతీయ నాయకురాలు, మాజీ మంత్రి డికె అరుణ ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించడానికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు దారిలోనే అడ్డుకోవడంతో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు బీజేపీ ప్రయత్నాన్ని విఫలం చేశారు. మాస్టర్‌ప్లాన్ మంటలు తారాస్థాయికి చేరుకున్నాయి.

**ఉద్రిక్త వాతావరణంగా మారిన నిర్మల్..**

మాస్టర్‌ప్లాన్ మంటలు తారాస్థాయికి చేరుకోవడంతో నిర్మల్ పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేయగా కొందరిని పోలీసులు అడ్డుకుని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇందులో బీజేపీ మహిళ నాయకులు కూడా ఉన్నారు.

**డికె అరుణ అరెస్ట్...**

మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు సంఘీభావం తెలపడానికి వస్తున్న తరుణంలో ఆమెను పోలీసులు మార్గమద్యలోనే అడ్డుకున్నారు. దీంతో వారిరువురు మద్య వాగ్వివాదం జరిగింది. అలాగే అటుగా వస్తున్న నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ను కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డికె అరుణను ి సోన్ సమీపంలోనే అరెస్ట్‌చేశారు. అక్కడి నుంచి నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌కు తరలించి అటునుంచి హైదరాబాద్‌కు తిప్పి పంపించారు.

# బీసిలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**
బీసీలందరికి వెంటనే 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని బీసి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కొండపల్లి గ్రామంలో బీసి సంక్షేమ సంఘం నాయకులతోకలిసి పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో నిర్వమిచంఇన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలలో చాలా వెనుకబడిన వారు నిరుద్యోగులు ఉన్నారని, వెంటనే వారిని ప్రభుత్వం గుర్తించి 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని అన్నారు. బీసిల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా బహుజనులకి రాజ్యాధికారం రావాలని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసిలు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మాజ్యోతిరావు పూలే,



అంబేద్కర్‌ల ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్ ,శంకర్ పటేల్, బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి, పటేల్, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజనన అధ్యక్షుడు ప్రశాంత్, బీసం సంక్షేమం మండల అధ్యక్షుడు సాయికృష్ణ, ఎంపిటిసి రఘుపతి, సర్పంచ్ పోచయ్య, వార్డు మెంబర్ సత్తయ్య నాయకులు తిరుపతి, శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా రహదారుల ఆక్రమణ..!

**-రోడ్లమీద తోపుడు బండ్లా**
**-ప్రశ్నిస్తే చివాట్లు**
**-ఇక్కడ పాలన వ్యవస్థ నిల్**

**పరకాల- ప్రభాతవార్త**
పరకాల పట్టణంలో ఇష్టారాజ్యంగా రహదారులను ఆక్రమించవచ్చు. నాలాలపై నిర్మాణాలు చేసుకోవచ్చు. ఎందుకంటే ఇక్కడ పాలనా వ్యవస్థ శూన్యంగా మారడమే ఈ క్రమంలో పరకాల బండ్ల వ్యాపారులు యదేచ్చగా రహదారులను ఆక్రమిస్తున్నా జనాలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోవడం గమనార్హం. రహదారులపై తోపుడు బండ్లు పెట్టి జనాలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగి ప్రశ్నిస్తే వారిని బూతులతో చివాట్లు పెట్టడం వారి సంస్కృతి, ప్రతి రోజు ఇక్కడ 'ట్రాఫిక్ జామ్' నెలకొంటున్నప్పటికి, పురపాలక సంఘం గానీ పోలీస్ శాఖ గానీ నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. పరకాల పట్టణంలో 100 ఫీట్ల రోడ్లను విస్తరించినప్పటికీ కేవలం 50



ఫీట్ల అంబాల రహదారి, హుజురాబాద్ రహదారి, హన్మకొండ రహదారి తోపుడు బండ్ల వారితో నిత్యం మారుతునా పాలకులు తీసుకున్న చర్యలు శూన్యం. ముఖ్యంగా పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి హుజురాబాద్‌కు వెళ్లే రహదారిలో తోపుడు బండ్ల వద్ద ఖరీదు దారులు పైనే వాహనాలు నిలిపివేయడంతో పాదాచారులకు, ఇతర వాహనదారులకు అనునిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. తోపుడుబండ్లతో కలుగుతున్న అవస్థలపై పలుమార్లు ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అసలే బస్సు స్టేషన్ చౌరస్తా సెంటర్‌లోనే దర్గా ఉండడంతో ఆ ప్రాంతంలో రహదారి ఇరుకుగా ఉంటుంది. ఆ ప్రాంతంలోనే నడి రోడ్డుపై తోపుడుబండ్ల వారు వ్యాపారం చేయడంతో ఆ రహదారుల్లో అద్దె తీసుకొని షాపులు నిర్వహించుకుంటున్న వారు నష్టాల పాలవుతున్నారు. ఎలాంటి అద్దెలు లేని తోపుడు బండ్ల వారు వేలాది రూపాయల వ్యాపారం చేసుకుంటూ దౌర్జన్యకరంగా వ్యవహరిస్తున్నారని ఆయా షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు పురపాలకులు అటు పోలీస్ శాఖ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అనేకులు ఉంటున్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

**బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**



**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**
ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌ఎస్ కాలనీలో నిర్వహించిన ఎమ్మెల్యే పార్లమెంట్ ప్రవాస్ యోజన అసెంబ్లీ స్థాయి మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపి చిమూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కీర్తి కుమార్ బంగడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతీ గ్రామంలోని గడపడగడపకు చేకురుకేలా కార్యకర్తలు నాయకులు కృషిచేయాలని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాసు ముజెందర్, తాలూకా కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా ఉపాధ్యాక్షులు, కార్యదర్శులు, జిల్లా కోశాధికారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి



**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**
ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పార్లమెంట్ ప్రవాస్ యోజన అసెంబ్లీ స్థాయి సమావేశానికి బీజేపి గడ్చిరోలి నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ్రావు హోళీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతీ గ్రామంలోని గడపడగడపకు చేకురుకేలా కార్యకర్తలు నాయకులు కృషిచేయాలని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అత్మారాం నాయక్, క్రిష్ణ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక్ విజయ్, తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి, పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యాక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా కో కన్వీనర్, జిల్లా మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

**మ ంగపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మంగపేట పోలీసుల స్టేషన్ పరిధిలోని కమాలపూర్ గ్రామంలో సాయి బాబా ఆలయంలో జరిగిన హుండీ దొంగతనం కేసులో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఏఎస్పీ ఏటూరునాగారం సంకీర్త, సిఐ ఏటూరునాగారం పర్యవేక్షణలో సాయి బాబా గుడిలో హుండీ దొంగ తనం జరుగగా ఎస్సై జి. రవి కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కమలాపురం గ్రామంలో పోలీసులకు సమాచారం మేరకు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్దకు వెళ్లే సరికి అక్కడ నిమ్మల వినయ్ కుమార్ మరో ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారి వెంబడించి పట్టుకొని విచారించగా వారు చేసిన వివిధ నేరాల



గురించి ఒప్పుకున్నాట్లు పోలీసులు తెలిపారు. కమలాపురం గ్రామంలోని సాయిబాబా గుడిలో దొంగతనంతో పాటు గతంలో మరికొన్ని నేరాలు చేశామని వారు ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరు దొంగిలించిన సొమ్మును చూపగా అట్టి సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులైన నిమ్మల వినయ్ కుమార్, ఇటుకల నిఖిల్, మరో ఇద్దరు బాలురులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు ఇలా ఉన్నాయి. సాయిబాబా ఆలయంలో దొంగిలించిన హుండీ, రూ. 18,880 లు నగదు, బజాజ్ డిస్కవరీ బైక్, 8 గ్రాముల నల్లపూసల తాడు, 1 బంగారు బిల్ల, 7 గ్రా. బంగారు గొట్టాలు (14 గ్రా.బంగారం) ఉంది. ఈ కేసుల నిందితుల అరెస్టుకు కృషిచేసిన సిబ్బంది హెచ్.సి సూర్యనారాయణ, పీసీలు ఆలం మోహన్ కుమార్, జి. రాజ్ కుమార్, ఎన్. నాగరాజు, డి. చంద్రమోహన్, ఎన్. సురేష్, బి. భద్రు, సిహెచ్. ప్రసాద్‌లను ఎస్సై రవి కుమార్ అభినందించారు.

# తండ్రిని హతమార్చిన తనయుడు..!

**-మద్యానికి బానిసై ఘాతుకం**

**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

మద్యానికి బానిసై తండ్రిని హత్య చేశాడు ఓ తనయుడు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వడం లేదని కక్ష సాధించిన ఆతనయుడు తండ్రిని హతమార్చాడు. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి తిరుపతయ్య(48) ఇదే గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన కుమారుడు అయిన గుమ్మడి ధనుంజయ్(17) గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ఉంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 16వ తేదీన ఇంటి వద్ద ఉన్న తిరుపతయ్యను మద్యానికి డబ్బులు కావాలని అడిగాడు. డబ్బులు ఇవ్వనని అనడంతో కోపోద్రిక్తుడైన తన కుమారుడు కర్రతో విచక్షణ రహితంగా చితకబాదాడు. దీంతో అక్కడికక్కడే చనిపోయాడు. కాగా మృతదేహన్ని ఇంట్లోనే భద్రపరిచాడు. ఆదివారం తెల్లవారు జామున బయట పడేసేందుకు వెళ్లగా అసలు విషయం బహిర్గతం అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రెండవ ఏఎన్ఎంలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-కందిక చెన్నకేశవులు**

**-ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు**

**నెక్కొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం అందరిని ఎటువంటి షరతులు లేకుడా రెగ్యూలరేషన్ చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండల



కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ఏఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితితల్లి ప్రేమ చూపెడుతుందని కార్మిక సంఘాల ప్రతినిధి బృందం తో తెలంగాణ ప్రజా ఆరోగ్య సంచాలకులు శ్రీనివాస్‌తో జరిగిన చర్చల్లో ఏఎఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని తక్షణమే న్యాయపరమైనటువంటి రెండవ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలన్న ఏకైక డిమాండ్‌తో ఏఐటియూసి ఆధ్వర్యంలో సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నోటిఫికేషన్ విడదల చేయడం తోపాటు వారి డిమాండ్లన్నింటిని అలసత్వం చేస్తుందన్నారు.

# ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి ఆదుకున్నారు..!

**- సంఘమిత్ర సొసైటికి ధన్యవాదాలు**

**పరకాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తనను సంఘమిత్ర సొసైటి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి ఆదుకుందని పరకాల పట్టణంలోని మాదారం కాలనికి చెందిన పనుల హైమా తెలిపారు. పట్నంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చర్చింగా ఆక్సిజన్ కన్సంటేటర్ అవసరం అని చెప్పారన్నారు. అది కొనే స్తోమత లేపోవడంతో తాతులను వేడుకున్నాని చెప్పారు. ఈ క్రమంలో సంఘమిత్ర సొసైటి వ్యవస్థాపకుడు హరిప్రసాద్ స్పందించి హైమ కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ అందించి ఆదుకున్నారని తెలిపారు. తనకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన హరిప్రసాద్, సొసైటి కార్యదర్శి క్రాంతి సంతోష్‌లకు హైమ, ఆమె భర్త రవి కృతజ్ఞతలు తెలియజేశారు.



# తొమ్మిదేండ్లలో మైనార్టీలకు రూ.15వేల కోట్లు

**-రూ.లక్ష చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**

**పరకాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

తొమ్మిదేండ్లలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో మైనార్టీ కోసం రూ.15వేల కోట్లు వెచ్చించిందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని 13 మందికి రూ.లక్ష మైనార్టీ ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ



సర్కారు సబ్బండ వర్గాలకు అండగా ఉంటున్నదని పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేస్తునదని పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ సర్కారు బడ్జెట్లో 2200 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నదని తెలిపారు. మైనార్టీలంతా బిఆర్ఎస్‌కు సీఎం కేసిఆర్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా తొలివిడుతలో మొత్తంగా పదివేల మంది మైనార్టీలకు రూ.లక్ష సాయాన్ని అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రినిదులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు చిరునామ బీఆర్ఎస్



**నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ దాసి పూలమ్మ- రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతథిగా పాల్గొన్న సారంగపాణి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్నికలకు ముందు చేసిన వాగ్ధానాలనలో 80 శాతం పనులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అమలు చేయడంతో పాటు మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాడని ఆయన పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పారదర్శంగా జరగాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిండికుమారస్వామి, మాజీ అధ్యక్షుడు కూస లింగయ్య, ఉపసర్పంచ్ బాదావత్ రవి, శ్రీపతికొమురయ్య, రమేష్, సాయిలు, సురేందర్, కుమారస్వామి, సుధాకర్, కిష్టయ్య, రాజు, సలింగ రాజు, యుగేందర్, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



**చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మృతిచెందిన బాదిత కుటుంబాన్ని ఆదుకుంటామని బహుజన ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు యూనివర్సిటి పాలకమండలి సభ్యులు డా.గుండాల మదన్‌కుమార్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పొన్నాల ఎల్లమ్మ అనే మహిళా కిడ్నీవ్యాదితో బాదపడుతూ శనివారం రాత్రి మృతిచెందింది. మృతురాలికి భర్త కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మదన్‌కుమార్, గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. కడు పేదరికంలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం ఉంటుందని ఆయన అన్నారు. అలాగే పిల్లల చదువుల కోసం సహకారం అందిస్తామని ప్రభుత్వం నుండి లబ్ధి జరిగేలా చూస్తామని భరోసా అందించారు. వీరి వెంట బుల్లెట్ వెంకన్న ముదిరాజ్, బహుజన కో కన్వీనర్ ఒంటరి రాములు, గుండాల శ్రీశైలం, శ్రీనివాస్, గ్రామీణ వైద్యుడు అనిల్, యాకుబ్, వెంకన్న, కన్నం మదన్, అబ్బదాసి భాస్కర్, పెరిక సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకై కృషి చేయాలి

-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య
-కాటారంలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాజీవ్‌గాంధీ సేవలు మరువులేనివని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కాటారం మండలకేంద్రంలోని తిమోతి అనాధ బాలుర ఆశ్రమ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిరుపేద విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..బారతదేశంలో ఐటి రంగ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగా అభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, సీనియర్ నాయకులు చీమల వెంకటస్వామి, కుంభం రమేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు



చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, నాయకులు రాజబాబు, శివ, రాజశేఖర్, జనార్ధన్, సారయ్య, పవన్, మైనార్టీ నాయకులు దాదామియా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

-ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**మహముత్తారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాజీవ్‌గావధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మహముత్తారం మండలకేంద్రంలో ఆదివారం రాజీవ్‌గాంధీ 79వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాజీవ్‌గాంధీ నవతరానికి



ఆదర్శంగా నిలిచారని అన్నారు. యువకులకు దేశ భవిష్యత్‌లో ప్రధానంగా భాగస్వామ్యం ఉండాలని 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా ఉండాలని సాంకేతిక రంగంలో పునాదులు వేసి సిడాట్ అనే కార్యక్రమంల ద్వారా టెలిఫోన్‌ను గ్రామాల్లో ప్రజలు ఉపయోగించే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంశీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, మండల ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్, మహముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, వార్డు సభ్యుడు దామరకుంట తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీరామ్ రాజబాబు, చకినాల రాజయ్య, యువజన నాయకులు శ్రీపతి శ్రీనివాస్, గుండాల మహేందర్, మురుకుట్ల శేఖర్, చీటూరి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు



**రాయపర్తి, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపెల్లి రవి, సైదల కూతురు రవళి- అనిల్ వివాహ వేడుకలో ఆదివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వదూరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముణావత్ నర్సింహానాయక్, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు, మండల నాయకులు, బద్దం రంగారెడ్డి, బద్దం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్లగంతలతో నిరసన తెలిపిన ఐక్యవిద్యార్థి సంఘం నాయకులు

**నర్సంపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త**

హైదరాబాద్ ఎల్బీనగర్‌లో అర్ధరాత్రి గిరిజన మహిళ వరలక్ష్మిబాయిపై దాడులకు పాల్పడిన పోలీసులను కఠినంగా శిక్షించాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు యూఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఎన్‌టీవీఎస్ మొగిళి చర్ల సందీప్, గుర్రం అంజయ్, బానోతు రామన్ననాయక్, కొమ్ముకు రవిలు అన్నారు. మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించాలని కళ్లగంతలతో అంబేద్కర్ సెంటర్లో ఆదివారం ఐక్యవిద్యార్థి సంఘం నాయకులు నిరసన తెలిపారు. గిరిజన మహిళ దగ్గర ఉన్న డబ్బులు బంగారంను దోచుకున్న పోలీసులపై దారిదోపిడి చోరి కేసు నమోదు చేయాలని వరలక్ష్మిబాయి కుటుంబానికి 50లక్షలు ఎక్స్‌గ్రేషియా, డబుల్‌బెడ్‌రూమ్‌తో పాటు పిల్లలకు పై చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నర్సంపేటలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ ముందు నిరసన తెలిపారు. ఈ తెలంగాణ ప్రభుత్వంలో రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే, స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఒక మహిళపై థార్డ్ డిగ్రీ ఉయోగించి చిత్రహింసలు పెట్టిన వారిని తక్షణమే ఈ సంఘటనకు కారకులైన కానిస్టేబుల్ ఎస్సైలతో పాటు ఉన్నతాధికారులను కూడా వాళ్ల ప్రమేయం ఉందని తక్షణమే వారిని కూడా విచారించి సస్పెండ్ చేసి జైలు పంపించాలని అన్నారు. లేని యెడల ఉద్యమాలు ఉదృతంగా చేస్తామని అన్నారు. లేనియేడల ఉద్యమాలు ఉదృతంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌నాయక్, రాజు, నాయక్, రమేష్ పాల్గొన్నారు.



## భూపాలపల్లి, మంథనిలో బీసీలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

-తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని



**భూపాలపల్లి, ఆగష్టు 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ప్రతి రాజకీయ పార్టీలు బీసీలకు మాత్రమే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని అన్నారు. ఈసందర్భంగా శేఖర్ నాని మాట్లాడుతూ..బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకునే నేతలకు బీసీల ఓటే బ్రహ్మాస్త్రం కావాలని అన్నారు. బీసీలు అంతా ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. 2024బీసీ ముఖ్యమంత్రి అయితే తప్పేంటి అని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో బీసీలకే అన్ని రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడుపవద్దు

-కాటారం ఎస్‌ఐ ఎం.అభినవ్
-కాటారంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్



**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కాటారం ఎస్‌ఐ ఎం.అభినవ్ అన్నారు. ఆదివారం రాత్రి కాటారం పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్‌ఐ అభినవ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ అభినవ్ మాట్లాడుతూ..మద్యం తాగి వాహనాలు నడిపి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు వీధిన పడుతాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మద్యం తాగి వాహనాలను నడుపవద్దని సూచించారు. ఈతనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్ల పరామర్శ



**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

కాటారం మండల బయ్యారం గ్రామానికి చెందిన చినాల సత్తమ్మకు ఇటీవలే శస్త్ర చికిత్స జరుగగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చల్ల ఓదేలే యాదవ్ బార్య దేవిక అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ విచ్చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధులు జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కనత నాగేంద్రరావు, కార్యనిర్వాహన కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల అధ్యక్షురాలు మందలి నాగమణి, మండల మహిళ ఉపాధ్యక్షురాలు చొంపదండి వసంత, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గుండె శరత్, విజయ, బుచ్చమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలి

**-బిజేపి ఎమ్మెల్యే భగీరథ మురుల్యా**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తలంతా సమిష్టి కృషితో పనిచేసి బెల్లంపల్లిలో బిజేపి జెండా ఎగురవేయాలని బిజేపి కర్ణాటక రాష్ట్రంలోని సులియా నియోజకవర్గ ఎమ్మెల్యే భగీరథ మురుల్యా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భగంగా వారం రోజుల పర్యటనలో భాగంగా బెల్లంపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ అధ్యక్షతన ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన బెల్లంపల్లి నియోజకర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీలో కిందిస్థాయి నుండి వచ్చిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని నిరుపేద



కుటుంబానికి చెందిన దళిత మహిళనైన నేను ఈ రోజు ఎమ్మెల్యేను అయ్యాను అంటే అది భారతీయ పార్టీలోనే సాధ్యమని పార్టీ గెలుపు కొరకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారని బిజేపి పై నరేంద్రమోడీ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, జాయింట్ కన్వీనర్ రాజు లాల్ యాదవ్, జిల్లా కార్యదర్శులు కే.గోవర్ధన్, మాసు రజిని, కౌన్సిలర్ అనిత యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుటు పట్టి వెంకటకృష్ణ, నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు ఇంచార్జిలు జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల ఉద్యోగ విజయం

**-ఇప్పటికే ఇద్దరు విద్యార్థులకు కానిస్టేబుల్స్ ఉద్యోగం వారి బాటలో మరో ముగ్గురు**

**-విజయాలకు కేరాఫ్‌గా బెల్లంపల్లి సిఓఈ**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

ఉన్నత విద్యావకాశాలే కాదు ఉద్యోగాల్లో సైతం సత్తా చాటుతున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సిఓఈ), బెల్లంపల్లి విద్యార్థులు ఆ క్రమంలో ఆదివారం స్టాఫ్ సెలక్షన్ కమీషన్(ఎస్సెస్సీ) ప్రకటించిన జిడి(జనరల్ డ్యూటి) కానిస్టేబుల్స్ ఉద్యోగ ఎంపిక జాబితాలో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు ఏకంగా ముగ్గురు ఉండటం పట్ల తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ ముగ్గురు కూడా ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే సిఓఈ అధ్యాపకుల సలహాలు, సూచనలతో ఇంటిదగ్గరే ఉండి పలు దశల్లో పరీక్షలకు హీజరుకావడం విశేషం. 2022లో వెలువడిన ఎస్సెస్సీ గిడి నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న రోజు నుండి సొంతంగా ప్రిపేరై 2023 జనవరిలో కంప్యూటర్ బేస్ట్ పరీక్షకు హాజర య్యారు. మే నెలలో ఈవెంట్స్‌లో ప్రతిభ చూపడంతో జూలైలో మెడికల్ టెస్టులకు అర్హత సాధించారు. అనంతరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తిచేసుకొని ఆగస్టు 21 ఆదివారం ప్రకటించిన తుది ఫలితాల్లో ఉదోనయగం సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు మాట్లాడుతూ ఓపికతో సాధించాలన్న లక్ష్యంతో తమ ప్రత్యేక ప్రణాళికను పాటిస్తే ఐఐటి, నీట్ వంటి ఉన్నత అవకాశాలే కాకుండా ఉద్యోగాలకు సైతం సొంతంగా ప్రిపైర్ విజయాలు సాధించవచ్చని నిరూపించిన మా విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందన్నారు. చుంచు కార్తికేయ గొడిసెల అనీల్, జుజాడి నరేందర్ స్వీట్స్ పంచి



అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు దనుష్ రెడ్డి, బైరాం రాజ్ కుమార్‌లు ఉద్యోగాలు చేస్తున్నారు. వారి బాటలో మరింత మంది ఉద్యోగాలు సాధించడం ఆనందాన్నిస్తుందన్నారు. బెల్లంపల్లి విద్యార్థులు ముగ్గురు ఒకేసారి ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.నవీన్ నికోలస్ ఐఏఎస్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీ కంభంపాటి శారద, ఓఎస్డి రంగారెడ్డి, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి, డిసిఓ బాల భాస్కర్ విద్యార్థులను ఫోన్‌లో అభినందించారు.

## ప్రజావాణి కార్యక్రమం మంగళవారంకు వాయిదా

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిది,ప్రభాతవార్త :*



ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 సోమవారం నిర్వహించ వలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారాణాల వలన ఈనెల 22 మంగళవారంకు వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన లభించినట్లు ట్రస్టు నిర్వాహకులు తెలి పారు. ముందుగా టెట్ నమూనా పరీక్ష పత్రాలను ట్రస్టు నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ నమూనా పరీక్షలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, రవి, రమేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నబాహు సాటే చేసిన సేవలు ఆదర్శనీయం

*జైనూర్,ప్రభాతవార్త :*

లోక్ సాహిరి సాహిత్య సామ్రాటన అన్నాబాహుసాటే చేసిన సేవలు ఆదర్శనీయమని లక్ష్మణ్‌యాదవన; జంగాం సర్పంచ్ శ్యామ్‌రావు అన్నారు. మండలంలోని జంగాం పంచాయతీలో ఆదివారం అన్నాబాహుసాటే 103వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జంగాంలో అన్నబాహుసాటే విగ్రహ ప్రతిష్టాపనకు వారు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో అన్న బాహుసాటే చేసిన సేవలను స్పూర్తిగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లాలని ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. భావితరాల తెలిసే విధంగా ఇలాంటి జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని వ ఆరు కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు పుల్లారే విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు మావాలే దత్త, జిల్లా ఉపాధ్యాక్షులు ఘటే రామారావు, మోరే శివాజి, చంద్రకాంత్ సవంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు గడువు పొడగింపు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటిలో 2023-24 సంవత్సరానికి గాను డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశానికి గడువు పొడగించినట్లు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్ లేదా దానికి సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ స్టడి సెంటర్‌లో బీ.ఏ, బీకాం, బీఎస్సి కోర్సులలో అడ్మీషన్‌లు ఆన్‌లైన్‌ద్వారా తీసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ వరకు గడువు పొడగించినందున అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం సెల్ నెం.9866398678, 9494314314 సంప్రదించాలని తెలిపారు.

## నేడు జిల్లాలోని మద్యం దుకాణాలకు డ్రా

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 32 మద్యం దుకాణాలకు గానూ జరిగిన టెండర్లకు సోమవారం డ్రా తీయడం జరుగుతుందని జిల్లా ఎక్సైజ్ అధికారి, డిప్యూటీ కమీషనర్ నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో దరఖాస్తుదారులు హాజరుకావాలని కోరారు. జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు ఆధ్వర్యంలో 27 మద్యం దుకాణాలకు మాత్రమే ఉదయం 10 గంటలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. మిగిలిన 5 మద్యం దుకాణాలకు సంబంధించిన డ్రా వాయిదా వేసినట్లు తెలిపారు. వాయిదా పడిన మద్యం దుకాణాలు ఈ విధంగా ఉన్నాయి ఏఎస్ఎఫ్009 -రెబ్బెన-9, ఏఎస్ఎఫ్010-గోలేటి-8, ఏఎస్ఎఫ్029 -కర్జవెల్లి-02, ఏఎస్ఎఫ్031-సిర్పూర్(యు) -02, ఏఎస్ఎఫ్032-లింగాపూర్ -01.

## గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**... రాష్ట్ర పరిశీలకులు లక్ష్మణ్**

*జైనూర్, ప్రభాతవార్త :*



గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఎండీఏ పరిశీలకులు లక్ష్మణ్ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని ఉషగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గ్రామాల్లో సందర్శించి ప్రభుత్వ పరంగా అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వైద్య ఉద్యోగులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఎండీఏ కార్యక్రమాలు విస్తృతం చేయాలని అన్నారు. వైద్య ఉద్యోగులు వారి సబ్ సెంటర్ల వారిగా రోజు పర్యవేక్షణ చేస్తూ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి జాదవ్ గణేష్ హెచ్ఈఓ జాదవ్ రమేష్, సూపర్‌వైజర్ జంగు, ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు. ప్రతీ శని, సోమవారాలు దిలావర్‌పూర్ మండలంలో గల ప్రముఖ శివక్షేత్రం కదిలి పాప హరేశ్వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. నిర్మల్ నుంచి కదిలికి చార్జి రూ.30 లు ఉండగా, అలాగే ఏదైనా శివ క్షేత్రానికి బస్సు కావాలనుకునే వారు 30 మంది భక్తులు ఉంటే బస్సు తప్పకుండా ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. మరింత సమాచారం కొరకు నిర్మల్ బస్‌స్టేషన్ ఫోన్ నంబర్ 7382842265కు ఫోన్ చేయాలని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.